రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- వ్యవసాయ గోడౌన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దుద్దుకుంట



గోడౌన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. పుల్లగూరపల్లిలో నల్లమాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గోడౌన్‌ను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ రైతు భరోసా కేంద్రాలు నిర్మించి, తద్వారానే రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లతో పాటు పంటల సాగులో అవసరమైన సూచనలు, సలహాలను వ్యవసాయ సిబ్బంది రైతులకు అందించనున్నట్లు తెలిపారు. ఆర్‌బీకే, వ్యవసాయ గోడౌన్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సహకార సంఘం అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, డైరెక్టర్లు సీతారాం, గోపాల్‌నాయుడు, సీఈఓ కేశవులు, సర్పంచ్ మాసే రెడ్డెమ్మ, ఎంపీటీసీ రాధయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు నరసింహమూర్తి, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, కే.శ్రీనివాసరెడ్డి, రంగప్ప, రామప్ప, క్రిష్ణవర్ధన్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం

పుట్టపర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమైందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుక్కపట్నం మండలం సిద్దరాంపురంలో జిల్లా అగ్రీఅడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి తదితరులతో కలిసి గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ సముదాయాలను శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గ్రామాల ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి మండల కేంద్రాలకు వచ్చేవారని, సచివాలయాల వ్యవస్థ ఏర్పాటుతో పైసా ఖర్చు లేకుండా సొంతూరులోనే అన్ని సేవలూ పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రమణయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్ప, మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి, సొసైటీ మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, బాబురెడ్డి, ఎంపీటీసీ చెన్నమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్, బ్రహ్మానందరెడ్డి, వేణు, కాంట్రాక్టర్ రంగారెడ్డి, సచివాలయ కన్వీనర్లు నేలకోటప్ప, నరసింహారెడ్డి, పార్టీ వైస్ ప్రెసిడెంట్ పెద్ద కేశప్ప, హెల్త్ సూపర్‌వైజర్ రామమోహన్ చౌదరి పాల్గొన్నారు.

క్లుప్తంగా

మంత్రి, ఎంపీకి స్వాగతం పలికిన నాయకులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: అనంతపురంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వెళ్లున్న వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, నాయకులు మొటుకుపల్లి వద్ద శనివారం ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ లింగాల మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పరికి సాధిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి



నసనకోటలో ప్రచారం చేస్తున్న మండల వైఎస్సార్‌సీపీ నాయకులు

రామగిరి: వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుదామని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం రామగిరి, నసనకోట, మాదాపురం గ్రామాల్లో ఎంపీపీ మీనుగ నాగమ్మ, జెడ్పీటీసీ గోసే నాగార్జున తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు పారదర్శకంగా పథకాలు అందినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందన్నారు. టీడీపీ, జనసేన ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి, సర్పంచ్ మీనుగ నాగరాజు, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ జనార్ధన్, బండారు అనిల్‌కుమార్, రామలింగారెడ్డి, రామాంజినమ్మ, వెంకటేష్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి సందడి



ధర్మవరం అర్బన్: పూజలు చేయిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



బత్తలపల్లి: చిత్రావతి నదిలో పూజలందుకుంటున్న రామాపురం ఎగువ గుడి వీరనారాయణ స్వామి



బత్తలపల్లి: రామాపురం వీరనారాయణ స్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

ధర్మవరం నియోజకవర్గంలో శనివారం శివరాత్రి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ధర్మవరంలోని శాంతినగర్‌లో శివసప్త మాతృక శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లో వీర నారాయణస్వామి, పెద్దమ్మ దేవతకు పూజలు జరిగాయి. ట్రాక్టర్లు, ఎడ్లబండ్లను ఆలయం చుట్టూ తిప్పి, మొక్కులు చెల్లించుకున్నారు. – సాక్షినెట్‌వర్క్:



ధర్మవరం అర్బన్: గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



తాడిమర్రి: రామాపురంలో వీరనారాయణస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం



ముదిగుబ్బ: పూజలందుకుంటున్న వీరనారాయణ స్వామి



ముదిగుబ్బ: ఎడ్లబండ్ల ఊరేగింపు



అలంకరణలో భోగేశ్వర స్వామి

ముగిసిన తిమ్మమాంబ ఉత్సవాలు



అలంకరణలో తిమ్మమాంబ, ఆలయ ప్రాంగణంలో దుకాణాల వద్ద భక్తుల సందడి

ఎన్పీకుంట: గూటిబైలు గ్రామం తిమ్మమ్మమర్రిమాను వద్ద మూడు రోజులుగా నిర్వహించిన జాగరణ మహోత్సవాలు శనివారం ముగిసాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో తిమ్మమ్మమర్రిమాను ప్రాంతం సందడిగా మారింది. రాత్రంతా జాగరణ చేసిన భక్తులు ఉదయం అమ్మవారికి నిర్వహించే గంధాభిషేకంలో పాల్గొనడానికి క్యూ కట్టారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక ఎస్ఐ కె.శ్రీధర్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విష్ణుమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పరవశభరితం.. నృత్యరూపకం



భక్త ప్రహ్లాద నృత్య రూపకంలోని ఓ ఘట్టం



నృత్యం చేస్తున్న కళాకారులు

ప్రశాంతి నిలయం: శివరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం సత్యసాయి సన్నిధిలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రిషికేష్‌కు చెందిన శ్రీ సత్యసాయి వేద సహస్ర పాఠశాల విద్యార్థులు 'భక్త ప్రహల్లాద' పేరుతో ప్రదర్శించిన నృత్యరూపకం భక్తులను పరవశభరితులను చేసింది. అనంతరం వారు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

ముగిసిన అఖండ భజన: సాయికుల్వంత్ సభా మందిరంలో శుక్రవారం సాయంత్రం చేపట్టిన అఖండ భజన శనివారం ఉదయం ముగిసింది. భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ చేపట్టారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

ఓడీచెరువు: మండలంలోని అల్లాపల్లి పంచాయతీ చౌడంపల్లిలోని సీతారాముల ఆలయ పునర్నిర్మాణానికి టీటీడీ శ్రీవాణి ట్రస్టు రూ.10 లక్షలు అందించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, చౌడంపల్లికి చెందిన బ్రహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ వెంకటేశ్ ప్రసాద్ చొరవతో విరాళం అందిందని గ్రామస్తులు తెలిపారు. దేవదాయశాఖ జిల్లా అధికారి మల్లికార్జునరెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

ముగ్గురు విద్యార్థుల గైర్హాజరు

నల్లమాడ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం గణితం, జువాలజీ, హిస్టరీ పరీక్షలకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 96 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, ముగ్గురు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ కవిత తెలిపారు. జిల్లా పరీక్షల ప్రత్యేకాధికారి రఘునాథరెడ్డి, సిట్టింగ్ స్క్వాడ్ ఆరిఫుల్లా పరీక్షలను తనిఖీ చేశారు.

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

తాడిమర్రి: చిల్లకొండయ్యపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు ముత్యాల నారాయణ (80) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ యువనేత వెంకటకృష్ణారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థ, సచివాలయ మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, నాయకులు జొల్లిరెడ్డి రామన్న, జొల్లిరెడ్డి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వైద్య చికిత్సలకు ఆర్థికసాయం

ధర్మవరం రూరల్: మండలంలోని రావులచెరువుకు చెందిన లక్ష్మీనరసమ్మ గత కొద్ది రోజులు అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి శనివారం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో ధర్మవరం వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

లౌడ్ స్పీకర్ వితరణ

నల్లమాడ: దొన్నికోట ఎస్సీ కాలనీలోని రాముని గుడికి వైఎస్సార్‌సీపీ నాయకుడు కమలాకర్ నాయుడు లౌడ్ స్పీకర్ (మైక్ సెట్) అందజేశారు. నాయకులు రమణప్ప నాయుడు, మధుసూదన్‌నాయుడు, మాజీ సర్పంచ్ ఆదినారాయణ, పూల శివశంకర్, షర్ఫొద్దీన్, కాలనీవాసులు లక్ష్మన్న, ఆసాది ఆదినారాయణ, శ్రీనివాసులు, శివప్ప పాల్గొన్నారు.